# మహారాష్ట్ర దొంగల


## ముఠాను పట్టుకున్న కొత్తకోట పోలీసులు

- మొత్తం ఏడుగురు వ్యక్తులు
- ఇద్దరు మగ వారు, ఐదు మంది ఆడవారు
- ఇద్దరు 12 సంవత్సరాల అమ్మాయిలు
- వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర రావు
- కొత్తకోట ఆర్‌కె రెసిడెన్సీ లాడ్జిలో రూమ్ బస
- 6 తులాల బంగారం, స్విఫ్ట్ డిజైర్ కారు,3 సెల్ ఫోన్లు స్వాధీనం





**వనపర్తి ఏప్రిల్ 10(నవభూమి ప్రతినిధి):** బంగారు కొనుగోలు చేయాలని దుకాణానికి వచ్చి బంగారు బిస్కెట్ దొంగతనానికి పాల్పడిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో చోటుచేసుకుంది. ఫిర్యాది దారునికి కొత్తకోట టౌన్ లో శ్రీ శివహనుమాన్ జ్యూవలర్ షాప్ కలదు. ఈ నెల 3వ తేదీ ఉదయం అందజ 10 గంటల సమయంలో పిర్యాది ఇప్పటిలాగే తన జువెలరీ షాపు తెరిచి మహబూబ్ నగర్ లో పని ఉండగా తన గుమాస్తైన మహేందర్, రవి షాపు చూసుకోమని, బాధ్యతలు అప్పగించి వెళ్ళారు. పిర్యాదుడు షాప్ నుండి వెళ్ళే సమయంలో గోల్డ్ బిస్కెట్ బరువు దాదాపు 60.159 గ్రాములు ఉందని,దానిని పిర్యాదుడు కూర్చునే చోట కౌంటర్లో పెట్టి, లాంగ్ చైన్, పుస్తెలతాడు చేయడానికి వర్కర్ కి ఇవ్వమని చెప్పి వెళ్ళాడు. పిర్యాదుడు మహబూబ్ నగర్ లో ఉండగా పిర్యాది గుమస్తా మహేందర్ తనకు ఫోన్ చేసి కౌంటర్లో ఉన్న బంగారు బిస్కెట్ కనిపించడం లేదని చెప్పగా వెంటనే పిర్యాది షాప్ కి వచ్చి షాపులో ఉన్న సీసీ కెమెరాలు చూడగా ఉదయం దాదాపు 11 గంటల 15 నిమిషాలకు ముగ్గురు ఆడవాళ్లు, ముగ్గురు చిన్న పిల్లలతో కలిసి తన షాపు దగ్గరికి వచ్చి షాపులో గుమస్తాతో బేరమాడుతున్నట్లు నటించి అందులో నుండి ఒక అమ్మాయి వయసు దాదాపు 12 సంవత్సరాలు షాపు కౌంటర్ లో నుండి గోల్డ్ బిస్కెట్ దొంగిలించినట్లుగా స్పష్టంగా కనిపించిందని తెలిపారు. అట్టి దొంగలు కస్టమర్లుగా నటించి పిర్యాది షాప్ లో నుండి బంగారు బిస్కెట్ దొంగలించి పారిపోవడం జరిగింది. నేరస్తులను పట్టుకోవడానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పర్యవేక్షణలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర్ రావు, కొత్తకోట సీఐ రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గురువారం నిందితులలో ఏడుగురిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా నిందితులు తాము చేసిన నేరాన్ని ఒప్పుకున్నారని డిఎస్పీ తెలిపారు.మొత్తం ఏడుగురు వ్యక్తులు అందులో ఇద్దరు మగ వారు, ఐదు మంది ఆడవారు, అందులో ఇద్దరు అందాజ 12 సంవత్సరాలు గల అమ్మాయిలు, ముందుగానే వేసుకున్న పథకం ప్రకారం ఈ నెల 2 వ తేదీ రాత్రి 10 గంటల 30 నిమిషాలకు కొత్తకోట పట్టణానికి వచ్చి ఆర్ కె రెసిడెన్సీ లాడ్జి లో రూమ్ తీసుకొని బస చేశారు. తిరిగి ఈ నెల 3వ తేదీ ఉదయం పుట బంగారు షాపును చూసుకొని అందులో షాప్ కౌంటర్ లో యజమాని లేదని గమనించి షాపులోకి ఆడవారు అందరూ బంగారు కొనుగోలు చేస్తున్నట్లుగా నటించి బంగారు షాపులో ఉన్న వ్యక్తికి అడ్డంగా ముగ్గురు నిలబ డి మాట్లాడుతూ ఉండగా అందులో మిగితా ఇద్దరు కలిసి ఒక కుర్చీ తీసుకొని దాని పై ఎక్కి కౌంటర్ టేబుల్ గ్లాస్ అర నుండి బంగారు బిస్కెట్ ను షాపులో పనిచేస్తున్న వ్యక్తికి కనిపించకుండా దొంగిలించారు. అక్కడి నుండి బయటకు వచ్చి ఆటోలో కొద్ది దూరం వెళ్లి పథకం ప్రకారం అప్పటికే అక్కడ వారి వెంట వచ్చిన మగవారు కారు ఆపుకొని, వీరి కోసం ఎదురు చూస్తూ ఉండగా, అట్టికారు ఎక్కి కర్నూల్ వైపుకు పారిపోయ్యారు.నేరస్తులు ఎ1: నంద కిషోర్ పవార్ తండ్రి కిషోర్ పవార్, వయస్సు 30 సంవత్సరాలు, కులం పర్తి, వృత్తి వ్యవసాయం, నివాసం రాంగవన్ గ్రామం చన్నవంగి మండలం, జాల్నా జిల్లా, మహారాష్ట్ర. ఎ2. రోహిత్ మచ్చీంద్ర దుకాలే సియో మచ్చీంద్ర దుకాలే తండ్రి మచ్చింద్ర దుకాలే వయస్సు 22 సంవత్సరాలు, కులం వడ్డార్, ఓసీ, అగ్రిల్ రో పచోడ్ గ్రామం, పైఠాన్ మండలం, ఔరంగాబాద్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం. ఎ3. ఆకాష్ అన్ కుష్ పాదుల్కర్, అజయ్, జ్యోతిరామ్ బాబా సాహెబ్ సోలూరికే సో బైలా సాహెబ్ రాజా రామ్, వయస్సు 25 సంవత్సరాలు, కులం గిసాడి, డీ అగ్రిజ్జే గడి గ్రామం, దేవరాయ్ పోస్ట్, బీడ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం. ఎ4. సోనాలి అంకుష్ పడల్కర్ అ,సీతాల్ భర్త సోలే అదుల్కర్ అజయ్ జ్యోతిరామ్ బేబ్ సేజ్ 22 సంవత్సరాలు, కులం దిసాడి, డిగ్రాడ్ గ్రామం, దేవరత్ పోస్ట్, బీడ్ జిల్లా, మహరాష్ట్ర రాష్ట్రం.ఎ5. నిర్మల భాయి కాలే భర్త పండిత్ కాలే వయస్సు 64 సంవత్సరాలు, కులం పార్థ రంగవరం గ్రామం, చన్నవంగి మండలం మహారాష్ట్ర రాష్ట్రం.ఎ6, మైనర్ బాలిక వయస్సు 13 సంవత్సరాలు. ఎ7. మైనర్ బాలిక వయస్సు సుమారు 12 సంవత్సరాలు.నేరస్తుల నుండి స్వాదీనం 6 తులాల బంగారం, స్విఫ్ట్ డిజైర్ కారు,3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.కేసును చేదించిన నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదు, బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని,కొత్తకోట సీఐ రాంబాబు, కొత్తకోట ఎస్సై ఆనంద్, సిసిఎస్ ఎస్సై రామరాజు, కానిస్టేబుల్ మురళి, యుగంధర్ గౌడ్, సత్యనారాయణ,మహిళ కానిస్టేబుల్, ప్రవళిక, డిఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ రాంబాబు, కొత్తకోట ఎస్సై ఆనంద్, సిసిఎస్ ఎస్సై రామరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవభూమి పాలమూరు

అనుబంధం

11 ఏప్రిల్,2025 శుక్రవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


### జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్‌హాల్లో మున్సిపల్ కమిషనర్లతో

# జిల్లా కలెక్టర్ సమావేశం

- ఈ నెల 30 వరకు ఎర్లీ బర్డ్‌లో ఆస్తి పన్ను చెల్లింపునకు అవకాశం
- ఆస్తి పన్నుతో పాటు, నల్ల పన్నులు మీద కూడా దృష్టి సారించాలి
- వార్డ్ ఆఫీసర్లకి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయించడం గురించి శిక్షణ ఇవ్వాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ఏప్రిల్ 10(నవభూమి ప్రతినిధి):** 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం తగ్గింపుతో ప్రభుత్వం కల్పించిన రిబేట్ అవకాశం ప్రయోజనాల గురించి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం తగ్గింపుతో ప్రభుత్వం కల్పించిన రిబేట్ అవకాశం గురించి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఆస్తి పన్ను ఇప్పుడే చెల్లించడం ద్వారా 5 శాతం రిబేట్ పొందవచ్చు అనే విషయాన్ని వివిధ మాధ్యమాల ద్వారా అందరికీ తెలియజేయాలన్నారు. ఆయా మున్సిపాలిటీలలో ఫ్లెక్సీలు వేయించడంతో పాటు, పోస్టర్లు రూపొందించి ఇంటింటికి వార్డు ఆఫీసర్ల ద్వారా చేరవేయాలని సూచించారు. వార్డ్ ఆఫీసర్లందరికీ వారి పరిధిలోకి వచ్చే ప్రాపర్టీలను నిర్ధారించి సంబంధిత జాబితాను వారికి అందజేయాలన్నారు. సంబంధిత మున్సిపాలిటీలలో అత్యధిక ఆస్తిపన్ను కట్టే వారి వివరాల జాబితాను రూపొందించి వార్డ్ ఆఫీసర్లకు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఇంటి నెంబర్ల వారీగా కూడా ఇంకో జాబితా రూపొందించి వార్డు ఆఫీసర్లకి ఇచ్చి ఆస్తి పన్ను సేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడే ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా ప్రజలకు కలిగే లాభం గురించి నోటీసు, వాట్సాప్, బల్క్ మెసేజ్ ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 30 వరకు ఎర్లీ బర్డ్‌లో ఆస్తి పన్ను చెల్లింపునకు అవకాశముంటుందని తెలియజేయాలన్నారు. అదేవిధంగా వార్డ్ ఆఫీసర్లకి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయించడం గురించి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 30 నాటికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను తో పాటు, నల్ల పన్నులు మీద కూడా దృష్టి సారించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు, పెబ్బేరు, కొత్తకోట, అమరచింత మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## ఆదర్శ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ యుగేందర్ రెడ్డి





**వనపర్తి ఏప్రిల్ 10(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామంలో బస్టాండ్ దగ్గర ఆదర్శ వాకర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెబ్బేరు ఎస్ ఐ యుగేంధర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆదర్శ వాకర్స్ క్లబ్ సభ్యులను ఎస్ ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోజా, పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, పుల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి,ఆదర్శ వాకర్స్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువులకుఅండగా నిలిచిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

### ప్రతి పేద విద్యార్థి గుండె చప్పుడు మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి,ఏప్రిల్ 10,నవభూమి:-** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన పోలేపల్లి జ్యోతి కుమారస్వామి అమ్మాయి సుప్రియ, అబ్బాయి మణిదీక్షిత్ మరియు మాదాయ పల్లి గ్రామానికి చెందిన భూషమోని మాధవి శ్రీను పిల్లలు చదువుల కొరకు గత నాలుగు సంవత్సరాల నుండి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి పిల్లల్ని చదివిస్తున్నారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భరత వైస్ చైర్మన్ మరియు తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ 50000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. విద్యార్థుల తల్లులు జ్యోతి,మాధవి ఉప్పల వెంకటేష్ చేస్తున్న సేవలకు రుణపడి ఉంటాము అని చెప్పారు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతారం గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య రాములు యాదవ్, ప్రొద్దుటూరు కిషోర్, బూర్గు శ్రీధర్, శ్రీను, నరేష్ నరసింహ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు



### వినియోగంలోకి వచ్చిన జిల్లా పోలీసు సాయుధ దళ

# నూతన కార్యాలయ భవనం

- సంతోషం వ్యక్తం చేస్తున్న సాయుధ దళ పోలీసు అధికారులు, సిబ్బంది
- ఎస్పీని ఘనంగా సన్మానించిన సాయుధ పోలీసులు






**వనపర్తి ఏప్రిల్ 10(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చొరవతో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ భవనం పని పూర్తి చేసుకొని వినియోగంలోకి వచ్చింది. నేపథ్యంలోకి వెళితే కొత్త జిల్లాలు ప్రారంభమైనప్పటి నుండి సాయుధ దళ కార్యాలయాన్ని వనపర్తి రెడ్డి సేవా సమితి సంఘ భవనంలో తాతకాలికంగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి నెల 88 వేలు అద్దె చెల్లించడంతో పాటు సాయుధ పోలీసులు విధులు నిర్వహించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టున్న విషయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి తెలిసింది. నూతన పోలీసు సాయుధ దళ భవనం నిర్మాణం అసంపూర్తిగా ఉన్న విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవ తీసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో చర్చించారు. కలెక్టర్ నిధుల నుండి 10 లక్షల రూపాయలు, పెబ్బేరు షుగర్ ఫ్యాక్టరీ 2లక్షల 50వేల రూపాయల సహకారంతో సాయుధ దళ కార్యాలయ నూతన భవనం యొక్క మిగతా నిర్మాణం పూర్తి చేయించారు. అత్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి సాయుధ పోలీసు అధికారులకు,సిబ్బందికి కానుకగా ఏప్రిల్ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ తో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా గురువారం పోలీసు సాయిధ దళ కార్యాలయ అధికారులు, సిబ్బంది పోలీసు సాయిధ దళ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవతో చూపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హెూమ్ గార్డ్ సిబ్బంది, తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్పీ ని శాలువాతో సన్మానించారు. ఎస్పీ సన్మాన కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పి వీరారెడ్డి, వనపర్తి జిల్లా ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఆమనగల్‌లో జై బాపు జై భీమ్

# జై సంవిధాన్‌పై అవగాహన కార్యక్రమం

- పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి

**కల్వకుర్తి,ఆమనగల్,ఏప్రిల్ 10,నవభూమి:-**జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమన్ని ఆమన్ గల్ మండలం కళ్యాణి గార్డెన్లో నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి %జఔజ% శాశ్వత ఆహ్వానితుడు కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీచూపిన అహింసా మార్గం,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీశాంతి సందేశం అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు.జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని ఈ సందర్భంగా తెలియజేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిసంబంధిత సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి లు,మాజీ ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,యువజన కాంగ్రెస్ నాయకులు,%చీూఖ×% నాయకులు,జై బాపు జై



భీమ్ జై సంవిధాన్ అభియాన్ మండల కోఆర్డినేటర్ మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

# స్టాచ్యూఆఫ్‌యూనిటీని సందర్శించినమంత్రులు

### జూపల్లి, తుమ్మల.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి




**కల్వకుర్తి,ఏప్రిల్ 10,నవభూమి:-** తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పెట్టుబడులను,పర్యాటకులను ఆకర్షించడం,అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం,ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో నూతన పర్యాటక విధానాన్ని తీసుకువచ్చామని అన్నారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా దేశీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రదేశాలను సందర్శించి,తెలంగాణ పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని దీంట్లో భాగంగానే స్టాచ్యూ ఆఫ్ యూనిటీ,టెంట్ సిటీని సందర్శించామని మంత్రి జూపల్లి తెలిపారు.2027 %ూ% 2028 సంవత్సరాల్లో తెలంగాణ జరగనున్న గోదావరి,కృష్ణ పుష్కరాలకు సంబంధించి సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టెంట్ సిటీలో ఉన్న వసతులను అధ్యయనం చేశామని చెప్పారు. ఇలా తెలంగాణ పర్యాటక అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ

### సూపర్ వైజర్ వినోద

**వనపర్తి ఏప్రిల్ 10(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్ వైజర్ వినోద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి సిడిపిఓ బాలీశ్వరి,ఏసిడిపిఓ ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు,సజ్జలు,కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు.చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్.పి వినీల, ఏఎన్ఎం శివకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు నర్మద, రాధ, లలిత,ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



### రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి

# తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి

- రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీపై డీలర్‌తో కలెక్టర్ ఆరా
- పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశం
- పకడ్బందీగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలి
- నల్లచెరువు ట్యాంక్ బాండ్ సందర్శన















**వనపర్తి ఏప్రిల్ 10(నవభూమి ప్రతినిధి):** రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని బండార్ నగర్ లో ఉన్న 19వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీపై డీలర్ తో ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని, కాబట్టి పకడ్బందీగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని చెప్పారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.నల్లచెరువు ట్యాంక్ బాండ్ సందర్శన నల్ల చెరువు ట్యాంకుబండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పై మొక్కలు రెండు మూడు రోజుల్లో నాటాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ దగ్గర సీసీ కెమెరాలు అమర్చాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఓపెన్ జిమ్ మీదుగా వెళ్ళిన విద్యుత్తు లైను పక్కకు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకి ఇబ్బంది లేకుండా చుట్టూ ఫెన్సింగ్ తో పాటు, విద్యుత్ స్తంభాలకు లైట్లు కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు.ఎస్సీ, బిసి బాలికల వసతి గృహాల సందర్శన జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ఉన్న షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాలను కలెక్టర్ సందర్శించారు. పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ప్రిమెట్రిక్ హాస్టల్ ను కూడా సందర్శించి భవనంలో విద్యార్థుల వసతి సామర్థ్యంపై ఆరా తీశారు. అదే ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని పంచాయతీ రాజ్ డిఈకి సూచించారు. అనంతరం కేటీఆర్ నగర్ లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి మరమ్మతులు చేయడానికి అవకాశం ఉందా అనే విషయంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా, బసవన్న గడ్డలో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు వసతి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కాశీ విశ్వనాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా ప్రతిష్ట కోసం విరాళం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి ఏప్రిల్ 10(నవభూమి ప్రతినిధి):** వనపర్తి పట్టణం పాత బజార్ 4వ వార్డులో శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమఠేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టకు 3 లక్షల 50 వేల రూపాయలు విరాళం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అందజేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ బి.వెంకటేశ్వర్లు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి కాళికాంబ దేవాలయ కమిటీ సభ్యులకు 3 లక్షల 50 వేల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమఠేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, వార్డు ప్రజలు అందరు కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ శరవంద, రవి యాదవ్ , ఎల్ఐసి కృష్ణ, కృష్ణ బాబు, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, ఆర్ బి రవి సాగర్, రఘు యాదవ్, ధర్మేంద్ర, నరేందర్ ,ఈశ్వర్ గౌడ్, కిరణ్ కుమార్, భాస్కర్, మోహన్ రాజ్ ,శేఖర్ రెడ్డి, గుణగంటి తిరుపతయ్య, గుడి కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**చారకొండ,ఏప్రిల్ 10,నవభూమి:-** చారకొండ మండలం జేపల్లి,ఎర్రవెల్లి గ్రామాలలో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్%ఠ%సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఇటీవలజేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరాజ్ తండ్రి మహ్మద్ మౌలానాఅనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో వారి స్వస్థలం జేపల్లిలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని మనోధైర్యంతో ఉండాలని సూచించడం జరిగింది,అలాగేఎర్రవెల్లి గ్రామం ఇటీవల మరణించిన కార్యకర్త ఏకుల మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించివారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానివ్వడం జరిగింది.ఈ కార్యక్రమాల్లోకాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ సిరాజ్, ఎన్.లింగాచారి,ఆర్.అశోక్,డి.యాదగిరి,వి.ఈశ్వరయ్య,యండి.సాధిక్, ఎం.మున్నా, డి.అశోక్,ఉపేందర్,కృష్ణయ్య,ప్రకాష్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాయలా.. మారిందిలా..

**కొల్లాపూర్, నవభూమి:-** వర్షాకాలం ప్రారంభమైన వెంటనే వరద జలాలతో నిండు కుండలా కళకళలాడే సోమశిల కృష్ణానది వేసవి ఆరంభంలోనే అడుగంటి పోయి వెలవెలపోతున్న ది. పాయలా మారి ప్రవహిస్తుండటం చూసి కొ ల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు, పర్యాటకులు విస్తు పోతున్నారు. మరో మూడు నెలల పాటు ఉండే వే సవిలో తాగు, సాగు నీటి కష్టాలు తప్పవని ఆందో ళన చెందుతున్నారు. గడిచిన వర్షాకాలం ప్రా రం భం మొదలు.. నేటి వరకు ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లా ప్రజల సాగు, తాగునీటి అవ సరాలకు ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే 47 టీఎంసీలు వినియోగించినట్లు అధికారులు పేర్కొం టున్నారు.ఎంజీఎల్ఐ ప్రాజెక్టు ద్వారా ఒకటి, రెండు, నా లుగో మోటార్ల ద్వారా నీటి వినియోగం యథావిధిగా కొనసాగుతూనే వచ్చింది. మరో వారం రోజు ల పాటు నీటి సరఫరా కొనసాగుతుంది. ప్రస్తుతా నికి తాగు, సాగు నీటి కష్టాలు ఉండవని అధికారులు చెబుతున్నా.. వచ్చే మూడు నెలల పాటు ఉ మ్మడి జిల్లా వాసులకు తాగునీటి కష్టాలు మాత్రం తప్పవని పలువురు పేర్కొంటున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రం పరిధిలోని ఎల్లూరు మిషన్ భగీరథ పథకానికి ఎంజీఎల్ఐ ప్రాజెక్టు ద్వారా తా గునీటి అవసరాల కోసం నీటి పంపింగ్ చేస్తారు.. అక్కడ ఫిల్టర్ చేసి నీటిని ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పరి? దిలో 19 మునిసిపాలిటీలకు 18 నియోజకవర్గాల్లో ఉన్న 88 మండలాలకు ఆరు జిల్లాల పరిధిలో ఉ న్న 4వేల ఆవాసావాలకు ఇక్కడి నుంచే మిషన్ భ గీరథ పథకం ద్వారా నీటి పంపిణీ కొనసాగుతుం ది. ప్రస్తుతం ఎల్లూరు మిషన్ భగీరథ పథకానికి నిత్యం ఎంజీఎల్ఐ పథకం ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నప్పటికీ రాబోయే మూడు నెలలు కీలకం కానున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రజలకు తాగు నీరు అందించే కృష్ణానది జలాలు ఈ ఏడాది అను కున్న దానికన్నా ఎక్కువగా అడుగంటి పోవడంతో కష్టాలు తప్పవని స్పష్టమవుతున్నది. ప్రస్తుతం వే సవి కాలం పంటలు చివరి దశలో ఉన్నప్పటికీ ఎం జీఎల్ఐ పథకం ద్వారా పంపింగ్ అయిన నీటి వి డుదలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటలు నిండి ఉన్నాయి. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లూరు రిజర్వాయర్తో పాటు సింగోటం శ్రీవారి సముద్రం, జొన్నలబొగుడ రిజర్వాయర్లలో నీటి నిల్వ ఉన్న ప్పటికీ రాబోయే పంటలకు రైతులకు అది పూర్తి సరిపోను ఉండదని రైతులు భావి స్తున్నారు. ఇప్ప టికే ఎంజీఎల్ఐ ప్రాజెక్టు ద్వారా 47 టీఎంసీలు నీటి వినియోగం జరిగిందని, మరో వారం రోజుల పాటు ప్రాజెక్టు ద్వారా నీటి పంపింగ్ కొనసాగు తుందని అధికారులు స్పష్టం చేశారు.



### బహుజనుల రాజ్యాధికారమే

# భవిష్యత్తు పోరాట లక్ష్యం

**బిజినేపల్లి, నవభూమి:-** కేంద్రం లో, రాష్ట్రాల్లో బహుజనుల రాజ్యాధికారమే భవి ష్యత్తు పోరాట లక్ష్యంగా ముందుకు సాగుతామ ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేం ద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం మ హాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని బీసీ సం ఘం నాయకులు గంగనమోని కిరణ్, నాయినో ళ్ల బాల్‌రాజు గౌడ్, దళిత బహుజన సంఘం రాష్ట్ర నాయకుడు మంగి విజయ్‌లతో కలిసి ఆవిష్కరించారు. పూలే విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడా రు. రాబోయే చట్ట సభల ఎన్నికల్లో జనాభా దా మాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గా లకు ఆయా పార్టీలు సీట్లు కేటాయించకపోతే అన్ని స్థానాల్లో బహుజనులు పోటీలో ఉండి గెలిచి సత్తా చాటాలని అన్నారు. అనగారిన వర్గాల ప్రజలంతా ఏకతాటిపై వచ్చి ఐకమత్యం తో బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయ కుడిని ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిపించుకుంటేనే రాజ్యాధికారం మన చేతుల్లో ఉంటుందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ ఖాసీం మాట్లాడుతూ సిద్ధాం తంతో పోరాటం చేస్తేనే బహుజనుల రాజ్యాధి కారం సాధ్యమవుతుందన్నారు. సిద్ధాంతం రూ



పొందించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరా వు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించు కోవడంతోనే ఆగిపోకుండా ఆయన చూపినబాటలో సాగాల న్నారు. అంతకు ముందు ప్రొఫెసర్లు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, డాక్టర్ సాయి బాబా, బీ సీ రాష్ట్ర నాయకుడు దిలీపాచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడారు. గిద్దె రాంనర్సయ్య, రేలారే గంగ, జయప్రకాశ్, దప్పు లక్ష్మణ్, రాజు, విజయకాం త్‌ల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. పూలే విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఆరు వేల మందికి పైగా బహుజనులు హాజరై విజయ వంతం చేయడంపై నిర్వాహకులు హర్షం వ్య క్తం చేశారు. మండల బీసీ సంఘం గౌరవ అ ధ్యక్షుడు వెంకటస్వామి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంత్ గౌడ్, సత్యశీల సాగ ర్, రామన్ గౌడ్, రఘుబాబు, రాము నాయక్, గంగారం అశోక్, గోవిందు, నాగరాజు, గంగన మోని తిరుపతయ్య, శ్రీను, తుమ్మల అల్లోజీ, కరిగళ్ల దశరథం, విల్సన్, దేశెట్టి రాజేష్, మల్లేష్ గౌడ్, పృథ్వీరాజు, సుదర్శన్, దామోదర్, కిషోర్, విజయ్ తదితరులు ఉన్నారు.

# నేడు ర్యాలంపాడుకు నిపుణుల కమిటీ

**గద్వాల, నవభూమి:-** నెట్టెంపాడు ప్రాజెక్టులో భాగమైన ర్యాలంపాడు లీకేజీలను పరిశీలించేందుకు పూణే నుంచి ఐదుగురితో కూడిన నిపుణుల కమి టీ గురువారం జోగుళాంబ గద్వాలకు రానున్నది. ఇప్పటి కే ఇరిగేషన్‌కు చెందిన నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికలతో రూ.144 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతం ఆ ప్రతిపాదనలు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నాయి. ఇప్పుడు సెంట్రల్ వాటర్ పవర్ రిసోర్స్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్‌యస్) పూణేకు చెందిన నిపుణుల కమిటీ రిజర్వాయర్‌ను పరిశీలించేందుకు వస్తోంది. ఈ కమిటీ సభ్యులు దేశంలో నిర్మాణం అవుతున్న ప్రాజెక్టులు, వరదల నియంత్రణ, హైడ్రాలిక్ నిర్మాణాలు, నౌకాశ్రయాలు, వంతెనల నిర్మాణాలు, భౌతికశాస్త్రం, గణిత నమూనాల అధ్యయనాలలో సేవలు అందించే వారు కావడంతో వారి సూచనలను తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు నిర్ణయించారు. ఈ నిపుణుల కమిటీ గతంలో ఇచ్చిన నివేదికకు ఓకే చెబితే వెంటనే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. నిపుణులు ఆ నివేదికలో మార్పులు, చేర్పులతో సూచనలు చేస్తే మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది.గట్టు ఎత్తిపోతలకు ర్యాలంపాడే ఆధారం..గట్టు ఎత్తిపోతల పథకానికి ర్యాలంపాడు రిజర్వాయరే ఆధారం.. దీని నుంచి 2.80 టీఎంసీలను ఎత్తిపోసి 33వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. ఇందుకోసం గజ్జలమ్మ గుట్ట దగ్గర 1.32 టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. అంటే గట్టు ఎత్తిపోతల పథకం విజయవంతం కావాలంటే ర్యాలయంపాడు రిజర్వాయర్ పటిష్టం కావాలి. అందుకే ప్రభుత్వం దీని మరమ్మతులపై దృష్టి పెట్టింది.మంత్రి సమీక్షతో కదిలిక..నెట్టంపాడు ఎత్తిపోతల పథకానికి గుండెకాయలాంటి ర్యాలంపాడు రిజర్యాయర్ లీకేజీలను అరికట్టేందుకు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గత నవంబరులో ప్రాజెక్టుపై సమీక్షించడంతో ఫైల్ కదిలింది. ప్రస్తుతం ఆర్థిక శాఖ దగ్గర ఫైల్ పెండింగ్‌లో ఉంది. రూ.144 కోట్లతో లీకేజీలకు మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. రిజర్వాయర్ కట్టను కొంత తొలగించి కింది నుంచి గ్రౌటింగ్ చేస్తూ వెడల్పు చేయడం, మట్టితో గట్టిపరుస్తూ.. పాలిథిన్ షీట్స్ వేసి రివిట్‌మెంట్ నిర్మించాలని నిర్ణయించారు. అయితే గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ముందు సెంట్రల్ వాటర్ పవర్ రిసోర్స్ స్టేషన్ సైంటిస్టుల సూచనలు తీసుకోవాలని నిర్ణయించడంతో వారు రిజర్వాయర్‌ను పరిశీలించేందుకు పూణే నుంచి గద్వాలకు వస్తున్నారు.ఇప్పటికే నివేదిక పంపించాం..మరమ్మతుల కోసం రూ.144 కోట్లతో ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక పంపించాం. ప్రస్తుతం ఫైల్ ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే అత్యంత ప్రామాణికమైన నివేదికలు అందించే సీడబ్ల్యూపీఆర్‌యస్ పూణే సైంటిస్టుల సూచనలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ప్రభుత్వ అదేశం మేరకు వారు పరిశీలించేందుకు గద్వాలకు వస్తున్నారు. వారు ఇచ్చే నివేదికతో ముందుకు వెళ్తాం.

